## రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేస్తుంటే..

# చోద్యం చూస్తున్న రాష్ట్ర బీజేపీ నాయకులు

### ఏ ముఖం పెట్టుకుని విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు..?

### కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై మీ వైఖరి ఏమిటో సమాధానం చెప్పాలి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ప్రత్యేక హెూదా, విభజన చట్టం అమలు, విడిపోయిన రాష్ట్రానికి నిధుల మంజూరు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ సహా అనేక అంశాలలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తోందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. ఇటువంటి సమయంలో అధిష్టానంపై ఒత్తిడి పెంచకుండా రాష్ట్రం ఏమైపోయినా పర్వాలేదన్నట్లు రాష్ట్ర బీజేపీ నాయకత్వం వ్యవహరించడం బాధాకరమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వంత పాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. విజయవాడ నగరంలో సభ నిర్వహించే ముందు రాష్ట్ర ప్రజలు అడిగే ఈ ప్రశ్నలకు బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కుచ్చు టోపీ పెట్టారు. పార్లమెంట్ సాక్షిగా నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ స్పష్టమైన ప్రకటన చేసిన నాడు బీజేపీ ఎంపీలు సైతం ఆ నిర్ణయాన్ని స్వాగతించలేదా..? ఐదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని మాట్లాడలేదా..? తిరుపతి సభలో వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీని ఎందుకు నెరవేర్చడం లేదో..? సమాధానం చెప్పాలి. విభజన చట్టంలో పోలవరాన్ని కేంద్రమే పూర్తిచేస్తుందని, అన్ని అనుమతులు ఇచ్చి పునరావాసం పరిహారం సహా అన్నింటినీ నెరవేరుస్తామన్నారు. ఇప్పుడు చేయకపోవడం వంచించడం కాదా..? విశాఖ ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణపై బీజేపీ వైఖరి ఏమిటో రేపు జరగబోయే సభలో స్పష్టమైన ప్రకటన చేయగలరా..? ఎన్నికల ముందు విశాఖ రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారని అది ఎక్కడ ఉందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంపై ఇటీవల కురిసిన భారీ వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. వరదల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్రం ఏం చర్యలు తీసుకుందో రాష్ట్ర బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. తెలంగాణ నుంచి రావాల్సిన రూ.6,112 కోట్ల విద్యుత్ బకాయిల గూర్చి అనేకమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా.. ఎందుకు స్పందించడం లేదు..? ఏపీలో పౌరసరఫరాలకు ఇవ్వాల్సిన రూ.1,700 కోట్లు ఎందుకు విడుదల చేయడం లేదు..? రాష్ట్ర విభజన, గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉంది. రాష్ట్రాన్ని ఆదుకోవడానికి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదా..? మరోవైపు దేశంలో కరోనా నాలుగో వేవ్ ఉధృతి కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో కోవిడ్ నిబంధనలు అతిక్రమణ చేయవద్దని కేంద్ర హెూం శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ మార్గదర్శకాలను అనుసరించి ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని పలు రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ విధిస్తున్నాయి. ఇటువంటి సమయంలో పెద్దఎత్తున జనాలను సమీకరించేలా సభలు నిర్వహించడం దేనికి సంకేతం..? రాష్ట్రానికి ఇలా పదేపదే ద్రోహం చేస్తూ.. మరలా ఏ ముఖం పెట్టుకొని బహిరంగ సభలు నిర్వహిస్తున్నారో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. విభజన చట్టం అమలు పదేళ్ల కాలంలో ఇప్పటికి ఎనిమిదేళ్లు ముగిసిందని.. ఇంకా చాలా హామీలు నెరవేర్చవలసి ఉందని గుర్తుచేశారు. విభజన హామీల అమలుకు గడువు రెండేళ్లే ఉన్నందున ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు, పెట్రోకారిడార్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, వెనకబడిన జిల్లాల గ్రాంటు ఇలా పలు అంశాల్లో రాష్ట్రం పట్ల కేంద్రం సుముఖత వ్యక్తం చేసేలా.. రాష్ట్ర బీజేపీ నాయకత్వం చొరవ చూపాలని కోరారు. అంతేగానీ బాధ్యతల నుంచి వైదొలగుతూ.. మభ్యపెట్టే సభలు నిర్వహించాలనుకుంటే విజ్ఞులైన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు. మరోవైపు దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అప్పులు చేస్తున్నట్లు టీడీపీ నేత జీవీ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మల్లాది విష్ణు అన్నారు. గత టీడీపీ పాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థను అథోగతిపాలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. తరువాత వచ్చే ప్రభుత్వానికి అప్పులు కూడా దొరకకూడదని చట్ట పరిధి దాటి చంద్రబాబు అప్పులు చేశారని దుయ్యబట్టారు. చివరకు సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందాలనే కుట్రతో ఖజానాను సైతం ఖాళీ చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏటా సంక్షేమానికి రూ.60వేల కోట్లు చంద్రబాబు ఎక్కడ ఖర్చుపెట్టారో జీవీ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెచ్చిన అప్పు మొత్తాన్ని హారతి కర్పూరంలా చేసిన మీరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా నిధులు సమకూర్చి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో మిగతా రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ పరిమితికి లోబడే అప్పులు చేసిందన్నారు. ఈ విషయం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ప్రాథమిక అకౌంట్ల పరిశీలనలో వెల్లడైందని గుర్తుచేశారు. ఇకనైనా తెలుగుదేశం నేతలు దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## నాయి బ్రాహ్మణులు 2022 క్యాలెండర్‌ను ప్రారంభించిన 1టౌన్ ఎస్.ఐ సుబ్రహ్మణ్యం



గుడివాడ : శ్రీసాయి నాయిబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్వర్యంలో రూపోందించిన 2022 క్యాలెండర్‌ను మాజీ వెల్ఫేర్ సోషటి సభ్యులు దేవరపల్లి కోటి అవిష్కరించారు. సోమవారం స్థానిక భీమేశ్వరస్వామి దేవస్థానంలోని మండంపలో శ్రీసాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపోందించిన 2022 క్యాలండర్‌ను అవిష్కరణ కార్యక్రమాన్ని సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి కోటి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అదోరోహించాలన్నారు. ఐక్యతతో కలసి సేవా కార్యక్రమాలు నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నాయిాబ్రాహ్మణ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వికూర్తి పోతురాజు, కార్యదర్శి చిల్లరపు దుర్గారావు,కోశాధికారి పొన్నాడ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు సంఘీయులు పాల్గొన్నారు.

## జండు ఆధ్వర్యంలో ఉచిత ఉముకల పటుత్వ పరీక్షలు



గుడివాడ : స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగల ప్రభాత్ మెడికల్ స్టోర్స్(జండు) వద్ద సోమవారం జండు అధ్వర్యంలో ఉచిత ఎముకల పటుత్వ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీనవహికుమార్, జిల్లా వైసీపీ నాయకులు మండలి హనుమంతరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్, నవభారత్ షయ్యద్ గఫర్‌లు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంవత్సరల అనుభవం కలిగిన జండు అధ్వర్యంలో రూ.2వేల విలువగల ఎముకల పటుత్వ పరీక్షలను సుమార్ 500 మందికి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలను ఇమామీ జండు ఫర్యర్ సిబంది నిర్వహించారు.



## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ

విజయవాడ:పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు సోమవారం గాంధీనగర్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పేదలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా పేదలకు, బాలలకు, వృద్దులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాతలు ఉప్పల సాంబశివరావు, శివమ్మల సహకారంతో 125 మందికి పైగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు, అయ్యాల సతీష్, దత్తిజ్యోతి, గద్దల ధనలక్ష్మి, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు ఎంపెడా అండగా నిలవాలి



భీమవరం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆక్వా రైతులకు ఎంపెడా అండగా ఉండాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఎంపెడా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంపెడా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆక్వారంగం బాగా విస్తరించినందున ఎప్పటికప్పుడు రైతులకు సాగులోను, ఎగుమతులలోను అవగాహన కల్పించాల్సిఉందని అన్నారు. ముఖ్యంగా రొయ్య సీడ్ విషయంలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సీడ్ నాణ్యతను తెలుసుకొని కొనుగోలుచేస్తే నష్టాలు తక్కువగా ఉంటాయని అన్నారు. భీమవరం కేంద్రంగా స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఎంపెడాకు సొంత భవనం నిర్మిస్తున్నామని ఈభవనంలో రైతులకు ప్రయోజనం చేకూర్చేవిధంగా ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 29న ఎంపెడా భవనానికి శంకుస్థాపన చేయనున్నామని అన్నారు. గత కొంతకాలంగా రొయ్యల రైతులు నష్టాల బారిన పడుతున్నారని దీనికి కారణం నాణ్యమైన సీడ్ లేకపోవడమేనని అన్నారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆక్వా సాగుకు విద్యుత్ ఛార్జీలను కూడా తగ్గించారని ఆయన గుర్తుచేశారు. ఈప్రాంతానికి చెందిన రొయ్యలకు ఇతర రాష్ట్రాలలో, దేశాలలో మంచిమార్కెట్ వుందని అయితే రొయ్యలకు వ్యాధులు రాకుండా ఎంపెడా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎంపెడా జె.డి జయబాల్, డిడి హుక్, ఏడి కే. గోపాల్ ఆనంద్, ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు పాల్గొన్నారు.

## భవన యజమానుల కడగండ్లను తీర్చాలి



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 27 : కృష్ణా నదిపై జీవిస్తున్న పడవల యజమానులకు, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నెం: 25 ను కృష్ణ, గుంటూరు జిల్లాకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత 3సం.లుగా పడవ కార్మికులకు జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవో నెం: 70, 71, 78 ద్వారా బోట్సమెన్ సొసైటీలకు అవకాశం కల్పించాలని కోరారు. కృష్ణానదికి ఇరువైపులా ఇసుకను పడవల ద్వారా ఎగుమతి దిగుమతి చేసుకునుటకు కార్మికులకు అవకాశం ఇవ్వాలని, యాంత్రీకరణ ద్వారా కార్మికుల పొట్టకొడుతున్నారని, బోటు కార్మికుల బతుకులు అతలాకుతలం అయిపోయాని ఆవేదన వ్యక్తంచేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఎదురుగా నిలబడి మాట్లాడే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.వెంటనే బోటు కార్మికుల సమస్యకు పరిష్కారం చూపకపోతే పడవలను తీసుకువచ్చి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇసుక రీచ్ లలో కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.. అనంతరం జేసీ శ్రీధర్ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలుగూరి రాధాకృష్ణ మూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మేడా హనుమంతరావు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, ఎఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్శులు రావుల అంజి బాబు, ఆకిటి అరుణ్ కుమార్, ఇసుక ముఠా కార్మిక సంఘం నాయకులు శరణం విజయ్ కుమార్, అమరావతి మర పడవల అసోసియేషన్ అధ్యక్షులు క్రాంతికుమార్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి వెంకటరెడ్డి, నాయకులు సదాశివరావు, కరుణాకర్, సుబ్బారావు, డాంగే, ఉషాద్రి , సుమారు 350 మంది కార్మికులు పాల్గొన్నారు.

## ఒంగోలులో జరిగిన ఓటీఎస్ మహా నిరసనలో పర్చూరు నియోజకవర్గ నేతలు..



పర్చూరు(ఒంగోలు) : ప్రకాశం జిల్లా ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేతలు నిరసన... గళం కదం తొక్కింది.'ఓటీఎస్ వసూళ్లు పేదలకు ఉరితాళ్లు' అంటూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద, సోమవారం చేపట్టిన నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి.సాంబశివరావు పిలుపుమేరకు, పర్చూరు నియోజకవర్గంనుంచి ఆరు మండలాలతో పాటు, చీరాల, అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల నుంచి, నాయకులు తరలి వెళ్లారు. ఓటీఎస్ పేరుతో పేదల నుంచి, వేల కోట్లు దోచుకునేందుకు,అధికార పార్టీ మాస్టర్ ప్లాన్ వేసిందని నేతలు ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, పేదల ఇళ్లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలుత వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున, ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ కు చేరుకొని,



అక్కడి నుంచి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, అధికార ప్రతినిధి రావిపాటి సీతయ్య, బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు కొండ్రగుంటవెంకయ్య ,బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కౌతవరపు జనార్ధన్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు కామేపల్లి హరిబాబు, నాయుడు హనుమంతరావు, వీరగంధం.ఆంజనేయులు, నాగేశ్వరరావు, వెంకట్రావు, శివరాత్రి శ్రీనివాసరావు, అశోక్, రావిపాటి సంధ్య, రజిని,ఫారూఖ్,కట్టా రాజు, శ్యామ్, శ్రీకాంత్, తేజా,చౌదరి, కాలేష, తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయులు కుటుంబ సభ్యులచే మోసపోయిన కాంప్లెక్స్ బాధితులను అదుకోవాలి: షాపింగ్ కాంప్లెక్స్ బాధితులు



గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులోని కామాక్షి రియల్ ఎస్టేట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ కోనుగోలు చేసిన వారికి కాకుండా పెద్దమల్లు అంజనేయులు కూమార్డు మణికంతకుమార్ తన బంధువులకు రిజిష్టేషన్ చేయడం దారుణమాని కామాక్షి రియల్ ఎస్టేట్స్ షాపింగ్ కాంప్లెక్స్ 40 మంది బాధితులు సంఘం అధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి ఆర్.డివో శ్రీనుకుమార్, సబ్ రిజిష్టర్‌కు విన్నతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటివల మరణించిన పెదమల్లు అంజనేయులు కుమార్డు మోసపూరితంగా చేస్తున్న అక్రమ రిజిస్ట్రేషన్లును నిలుపుదల చయాలన్నారు. మోసపోయిన 40మంది కాంప్లెక్స్ షాపులను కొన్న బాధితులకు న్యామం చేయలన్నారు. తండ్రి మరణానంతరం అయన కుమారుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎగ్రిమెంట్ ప్రకారం 40 మందికి రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.

## బంగారం రికవరీ... దొంగ అరెస్టు: డిఎస్పీ ప్రసాద్

కావలి డిశంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి : ఎస్పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు కావలి డిఎస్పి ప్రసాద్, కావలి రూరల్ సిఐ ఎస్కె ఖాజావలి పర్యవేక్షణలో కావలి రూరల్ ఎస్ఐ జి.వీరేంద్రబాబు, రూరల్ సర్కిల్ క్రైమ్‌పార్టీ సిబ్బందితో కలిసి కావలి పట్టణంలోని ముసునూరు పమిడి కాలేజ్ వద్ద తొమ్మిదిన్నర సవర్ల బంగారాన్ని దొంగిలించిన ముద్దాయి పాలకీర్తి రాజేష్‌ను, దొంగిలించిన వస్తువులతో ఉన్న అతన్ని పట్టుకొని అరెస్టు చేసినట్లు కావలి డిఎస్పి ప్రసాద్ సోమవారం కావలి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల మధ్య కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర్‌లో దొంగతనం జరిగిందని ఫిర్యాదుదారుడు మొగిలికోటేశ్వరరావు ఇంటిలో ఎవరు లేని సమయంలో ఎవరు గుర్తు తెలియని దొంగలు తన ఇంటి తాళం దాచి ఉంచిన చోట నుంచి తీసుకొని ఇంటి తలుపులు తెరిచి బీరువాలోని లాకర్‌ను ఇనుపరాడ్డుతో బలవంతంగా తెరిచి అందులోని లక్ష 85వేల రూపాయిల విలువ చేసే బంగారు వస్తువులు పోయినాయని ఫిర్యాదు చేసారని తెలిపారు. ఫిర్యాదు మేరకు విచారించి దొంగను అరెస్టు చేసి దొంగిలించిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొని ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ఎస్పి విజయారావు రివార్డులు ప్రకటించినట్లు డిఎస్పి ప్రసాద్ తెలిపారు.







## జలజీవన్ మిషన్ పథకం లో హర్ ఘర్ జల్ గ్రామాలుగా శేరేవేల్పూరు, సిద్దాంతం :యంపీపీ గద్దే పుష్పరాణి

గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 27:గుడివాడ రూరల్ మండలం శేరే వేల్పూరులో సోమవారం జలజీవన్ మిషన్ గ్రామ సభను యంపీడీవో ఏ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించగా యంపీపీ గద్దే పుష్పరాణి, జలజీవన్ మిషన్ ప్రతినిధి అధికారులు పాల్గొని గ్రామస్థులకు తాగునీటి వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కుటుంబానికి సురక్షితమైన త్రాగునీటిని అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా జలజీవన్ మిషన్ పథకం లో భాగగా గుడివాడ రూరల్ మండలంలో మొదటి విడతగా శేరేవేల్పూరు, సిద్ధాంతం గ్రామాలను హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటించారన్నారు. యంపీడీవో ఏ.వెంకట రమణ మాట్లాడుతూ కుళాయులు ద్వారా ప్రతి కుటుంబానికి సరిపడే తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. సర్పంచ్ వార్డు సభ్యులతో కలసి గ్రామాల్లోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటి కుళాయిలు, పరిశుభ్రమైన తాగునీటి వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని అంగన్వాడీ, గ్రామ పంచాయితీ, ఆరోగ్య కేంద్రాలకు, పాఠశాలలకు త్రాగునీటి కుళాయిలను అందిస్తామన్నారు. వర్షపు నీటని వృదా కాకుండా భూగర్బజలాలు పెంపొందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ అధికారులు గుడివాడ మండలం శేరివేల్పూరు, సిద్ధాంతం గ్రామాలను హర్ ఘర్ జల్ నూరుశాతం ఇంటింటికి కుళాయి పొందిన గ్రామాలుగా ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మురికినీటిని శుద్ధి చేయు ప్లాంట్ నిర్మాణం కొరకు మంజూరు అయిన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తమ ఊరిని హర్ ఘర్ జల్ నూరు శాతం ఇంటింటికి కుళాయి పొందిన గ్రామాలుగా ప్రకటించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ జిల్లా ప్రతినిధులు నేరిన్, రామకృష్ణ, నాగేశ్వరరావు, శేరివేల్పూరు గ్రామ సర్పంచ్ యం. ప్రభాకర్రావు, సిద్ధాంతం సర్పంచ్ యి.కృష్ణామూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు సింగవరపు ఝాన్సీ రాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. పూర్ణచంద్రరావు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జలవిద్యుత్ ప్రాజెక్టుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో హిమాచల్ భూమి ముఖ్యమైన పాత్ర పోషించిందని ప్రధాని అన్నారు.హిమాచల్ ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవ సంవత్సరం వేడుకలు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని పహారీ భాషలో ప్రారంభించి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా జీవితానికి దిశానిర్దేశం చేయడంలో హిమాచల్ భూమి ముఖ్యమైన పాత్ర పోషించిందని ప్రధాని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ హెలికాప్టర్ ద్వారా కంగనిధర్ హెలిప్యాడ్‌లో దిగారు. ప్రధాని మోడీ రాగానే చిన్న కాశీ సంగీత వాయిద్యాలతో ప్రతిధ్వనించింది. ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ హెలికాప్టర్ ద్వారా కంగనిధర్ హెలిప్యాడ్‌లో దిగారు. ప్రధాని మోడీ రాగానే చిన్న కాశీ సంగీత వాయిద్యాలతో ప్రతిధ్వనించింది. ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్వాగతం పలికారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి



ఒంగోలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా చైర్మైన్ షేక్.ఖలీఫాతుల్లాబాషా కోరారు.ఒంగోలు నగరంలో జరిగిన, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య(ఏపీ .డబ్ల్యూ.జె.ఎస్) రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా చైర్మైన్ షేక్.ఖలీఫాతుల్లా బాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, జర్నలిస్టుల పరిస్థితి చాలా కష్టదాయకమైందని, అనేక సమస్యలతో సతమతమౌతున్న పరిస్థితిలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రపంచం మొత్తం కరోనా తో విలయతాండవం చేస్తున్న సంగతి తెలిసిందేననీ, కరోనాని ఎదుర్కొని నిస్వార్థంగా, బాధ్యతలు నిర్వహిస్తూ , ఏరోజు వార్తలు ఆరోజే పూర్తి సమాచారంతో,అప్పటికప్పుడు వార్తలు అందివ్వగలిగే జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏ పి డబ్ల్యూ జె ఎస్ జాతీయ అధ్యక్షుడు చర్లగుడ్ల రామకృష్ణ , ఏపీడబ్ల్యూ జె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల సురేష్, ఏపీ డబ్ల్యూ జె ఎస్ జిల్లా అధ్యక్షుడు కోయి శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా చైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషాని, ఘనంగా సన్మానించారు.

## అవినీతి పరిపాలనపై స్పందించాల్సిన అవసరం ఉంది

### బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :లిఇటీవల శాసనసభలో నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ప్యాడిసన్ పేట లో ప్రజా సమస్యలపై చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించి అనంతరం ఇంటి ఇంటికి తిరిగి



ప్రజాసమస్యలపై 16 అంశాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తానికొండ దయబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జేయప్రకాశ్ నారాయణ , రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు పమిడి భాస్కరరావు ,గుడిపాటి సుజాత, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు 36 కోట్ల నిధులు కేటాయింపు



భీమవరం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :యనమదుర్రుపై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్లు నిర్మించి ప్రజావినియోగంలోకి తీసుకొస్తామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యనమదుర్రు డ్రైన్ పై భీమవరం టౌన్, గొల్లవానితిప్ప, తోకతిప్ప గ్రామాలలో నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిమిత్తం రూ 36 కోట్ల 70 లక్షల మేర నిధులు కేటాయింపు జరుగుతుందని అన్నారు. త్వరలోనే ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వస్తుందని, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రూ.కోటి 90 లక్షల నిధులతో తాడేరు వంతెన నిర్మించడానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్ల ప్రక్రియ ముగిసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. పట్టణంలో బైపాస్ రోడ్డు మరమ్మత్తులకు రూ.రెండు కోట్ల 20 లక్షల నిధులు మంజూరయ్యాయని ఈ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. గూట్లపాడు రేవు నుండి బర్రెవానిపేట వరకు రూ.కోటి 50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపడతామని వెంప రోడ్డు నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారని గత ప్రభుత్వంలో చంద్రబాబు కాంట్రాక్టర్లకు పెద్దఎత్తున బకాయిలు పెట్టారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి అప్పుల ఖజానా ఉందని అన్నారు. దీనికితోడు రెండు సంవత్సరాలపాటు కరోనా ప్రభావంతో ఆర్థిక పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా దారుణంగా దెబ్బతిందని అన్నారు. ఈ నేపథ్యంలో సైతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఇవ్వని హామీలు సైతం ప్రజలకోసం అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడిప్పుడే కరోనా నుండి కోలుకుంటూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కాంట్రాక్టర్లను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కాంట్రాక్టర్ల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్అండ్ బీ ఈఈ పి. లోకేశ్వరరావు, డిఈ దేవేందర్ రాజు ,జేఈ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.





## ఈనెల 28వ తేదీన, విజయవాడలో జరుగు, ప్రజా ఆగ్రహం బహిరంగ సభకు విజయవంతం చేయాలి

ఒంగోలు : విజయవాడలో ఈనెల 28వ తేదీన, జరుగు ప్రజా ఆగ్రహం బహిరంగ సభ విజయవంతం చేయాలని, బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లాబాషా సూచించారు.ప్రజా ఆగ్రహం బహిరంగ సభ సందర్భంగా, సమీక్ష సమావేశానికి పర్యవేక్షకులుగా, బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లాబాషా పాల్గొన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని, దర్శి పట్టణం, ముండ్లమూరు మండలం,తాళ్లూరు మండలం,కురిచేడు మండలంలోఆయా మండలాల్లోని, బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని, 28వ తేదీన జరిగే ప్రజా ఆగ్రహం బహిరంగ సభకు, పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశాలలో బీజేపీ ఒంగోలు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు, దర్శి నియోజకవర్గ ఇంచార్జి మామిడాకుల శ్రీనివాసరావు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జేష్ఠది ఆంజనేయులు, బీజేపీ భీమవరం ఎం.పి.టి.సి కీర్తిపాటి పూర్ణచంద్రరావు,దొనకొండ మండలం బీజేపీ అధ్యక్షుడు శిర్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు బీజేపీ మండలం అధ్యక్షుడు అనుమూల కోటేశ్వరరావు, కురిచేడు బీజేపీ మండలం అధ్యక్షుడు.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలో పేదలకు ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు: గుత్తికొండ కిషోర్



కావలి డిశంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి లేకుండా పేదల ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు చేయడం జరుగుతుందని ఏరియా వైద్యశాలకు మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్, అడహక్ కమిటీ కన్వీనర్ గుత్తికొండ కిషోర్ తెలిపారు. సోమవారం కావలి నుండి పలువురు తెదేపా నాయకులు నెల్లూరు కి బయలుదేరి ఓ టి ఎస్ కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర పాలన సాగించలేక ఓ టి ఎస్ పేరుతో పేదల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని తెలియజేశారు. ఎవరు ఒక్కరూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఓటిఎస్ వసూళ్ళ పర్వం పేదల మెడకు ఉరితాళ్ళు మారాయని నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి సుబ్బానాయుడు ,మన్నవ రవిచంద్ర , జ్యోతి బాబురావు , ధావులూరి దేవ కుమార్ ,గుంటిపల్లి రాజ్ కుమార్ చౌదరి ,మంచాల ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ లో 30న మెగా జాబ్ మేళా : ఆర్డిఓ



కావలి, డిసెంబర్ 27ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో 30 వ తేది, ఉదయం 9 గంటలకు కావలి కి సమీపంలో జాతీయ రహదారిపై కడనూతన వద్ద ఉన్న ఆర్.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 'మెగా జాబ్ మేళా' జరుగుతుందని ఆర్డీవో సీనా నాయక్ చెప్పారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ10 వ తరగతి ఫెయిల్ అయినా, పాస్ అయినా పర్వా లేదనిఇంటర్‌మీడియట్ ఫెయిల్ అయినా, పాస్ అయినా పర్వా లేదని ఇంకా డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ.ఏ చదువు చదివి ఉన్నా, అందులో ఫెయిల్ అయి ఉన్నప్పటికీ చింతించవద్దని దేశ, అంతర్జాతయ ప్రాముఖ్యత కలిగిన 19 సంస్థలలో 1,200 పైగా ఉద్యోగ అవకాశాలతో ఈ 'మెగా జాబ్ మేళా' నిర్వహిస్తున్నారని చెప్పారు.నేరుగా ఆర్.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకుని స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని వివరాలకు %--%70931 51046, 87908 13132 మోబైల్ నెంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు.

## అఖిలభారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దావులూరి శ్యామ్‌సన్

కావలి డిశంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి : అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కావలి పట్టణానికి చెందిన 12వ వార్డుకు చెందిన దావులూరి శ్యామ్‌సన్‌ను ఏకగ్రీవంగా అఖిలభారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు ఎంపిక చేసి నియమించి పత్రాన్ని అందచేసారు. సోమవారం కావలి పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో కమిటీలను జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు ఏర్పాటు చేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎలికా చంద్రశేకర్, గౌరవ అధ్యక్షులుగా మద్దెల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులుగా మహేంద్ర, రాష్ట్ర జనరల్ సెక్రటరీగా దావులూరి సన్ని, జిల్లా అధికార ప్రతినిధిగా దావులూరి జేమ్స్, జిల్లా సెక్రటరీగా దర్శిగుంట మహేంద్రను ఎంపిక చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దావులూరి శ్యామ్‌సన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలు గడుసున్నా మన జాతికి కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డకు నోచుకోలేనిస్థితిలో మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పర్యటన ప్రశాంతం

ఒంగోలు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పర్యటన ప్రశాంతంగా సాగింది. యర్రగొండపాలెంలోని మార్కెట్ యార్డ్ వద్ద సోమవారం జరిగిన, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కుమార్తె శ్రీష్టి,





సిద్ధార్థ్ ల రిసెప్షన్ కార్యక్రమానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యారు.మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం చేరుకున్నారు. జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి ఘనస్వాగతం లభించింది. సరిగ్గా ఉదయం 11:56 గంటలకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వేదిక వద్దకు చేరుకుని నవ దంపతులను ఆశీర్వదించారు. వేదికపైనే ఆయన ఎనిమిది నిమిషాలపాటు, మంత్రి సురేష్ కుటుంబంతో గడిపారు.రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ ఆఫీసర్ వకుల్ జిందాల్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్ శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, మార్కాపురం శాసన సభ్యులు కుందురు నాగార్జునరెడ్డి,రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణ మోహన్, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి,యువ వైసీపీ నాయకులు శిద్దా సుధీర్ కుమార్, కరణం వెంకటేష్, జిల్లా సంయుక్త కలెక్టర్ లు జె.వెంకటమురళి, టి.ఎస్.చేతన్, కె.ఎస్.విశ్వనాథన్, కె. కృష్ణవేణిలు, ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి కె.చౌడేశ్వరి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- సీఎం జగన్ ను కలిసిన ముగ్గురు చీరాల వైసీపీ అగ్రనేతలు

ప్రకాశం జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరయ్యేందుకు, సోమవారం ఎర్రగొండపాలెం వచ్చిన ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని చీరాలకు చెందిన పార్టీ అగ్రనేతలు ముగ్గురూ కలుసుకున్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్, ఎమ్మెల్సీ పోతుల సునీతలు,విడివిడిగా యర్రగొండపాలెం బయలుదేరి వెళ్లారు. రిసెప్షన్ వేదిక పై ఎమ్మెల్యే బలరాం, ఎమ్మెల్సీ సునీతలు సీఎంను కలుసుకోగా,ఆమంచి కృష్ణమోహన్ విడిగా ఆయనను కలుసుకుని, పుష్పగుచ్ఛం ఇచ్చి, స్వాగతం పలికారు. మంత్రి బాలినేని.వాసు సీఎంను వెన్నంటే ఉన్నారు. అతి కొద్ది సమయం మాత్రమే, ఈ కార్యక్రమంలో గడిపిన సీఎం అందరికీ అభివాదం చేసుకుంటూ నిష్క్రమించారు.

